తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

బుధవారం

01 మే 2024

పేజీలు : 08

Follow :




# మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తా

- సంగారెడ్డి అభివృద్ధికి కృషి చేస్తా
- యువనేత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు

**కొండాపూర్ ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా రోడ్ షోలు, కార్నర్ మీటింగులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాపూర్ నుండి తొగరుపల్లి గ్రామపంచాయతీ వరకు ఎంపీ అభ్యర్థి నీళ్ల మధు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. భూములు లాక్కొని, పేదలకు అన్యాయం చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డికి పార్లమెంట్ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ ఇవ్వాలన్నారు. కార్నర్ మీటింగ్‌లో ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రసంగిస్తున్న చోటుకి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ప్రచార వాహనం చేరుకుంది. 5లో..



## ప్రజాసేవ చేసేందుకు ముందుకు రావాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రతి ఒక్కరూ ప్రజాసేవ చేసేందుకు ముందుకు రావాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రాఫిట్ షూ షాపు యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహారని తీర్చేందుకు ప్రాఫిట్ షూ షాపు యాజమాన్యం చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలని, ఈ సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాఫిట్ షూ షాపు మేనేజర్ విజయ్, సూరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మోడీ నాయకత్వం పేదల సంక్షేమం

### నాగర్ కర్నూల్ బిజెపి పార్లమెంటరీ అభ్యర్థి భరత్

**అలంపూర్ ఏప్రిల్ 30(జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల విజయ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం ఎర్రవల్లి, ఇటిక్యాల మండల కేంద్రలల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం ఏ పథకాలు అవసరం అయితాయో ఆ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి ఇళ్ల సాకారం కోసం పియం ఆవాస్ యోజనతో వచ్చే ఐదేళ్లలో రెండు కోట్ల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రణాళిక రూపొందించారన్నారు. వచ్చే ఐదేళ్లు ఉచితంగా రేషన్ పంపిణీ మోడీ చేస్తారన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటును అభివృద్ధి చేసుకోవాలంటే కమలం పువ్వు గుర్తుపై ఓట్లు వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

## విరబూసిన విద్యాకుసుమాలు

### పదవ తరగతిలో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

- జిల్లావ్యాప్తంగా 97.86 శాతం ఉత్తీర్ణత
- బాలురు97.45 శాతం, బాలికలు 98.27 శాతం
- జిల్లా వ్యాప్తంగా బాలికలదే హావ











**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

ఫలితాలలో పేదింటి విద్యార్థులు సత్తాచాటారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు చేసుకున్నారు. పట్టుదల పెంచుకున్నారు. ఉపాధ్యాయుల సూచనలు పాటించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివారు.. మెరుగైన ఫలితాలు సాధించాలనుకున్నారు. ఆ దిశగా పక్కా ప్రణాళిక రూపొందించుకున్నారు. పది పరీక్షలతో ప్రతిభ చూపారు. 10కి 10 జీపీఏ సాధించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా చాటి శభాష్ అనిపించుకున్నారు. మంగళవారం పదవ తరగతి ఫలితాలు విడుదలయ్యాయి సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బాలికలదే హావ కొనసాగింది.

#### జిల్లా ఉత్తీర్ణత శాతం 97.86శాంతం

పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా 97.86 శాతం ఉత్తీర్ణత నమోదు అయింది. 11136 బాలురు పరీక్ష రాయగా 10852 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 10 876 బాలికలు పరీక్షలకు హాజరు కాగా 10 688 బాలికలు ఉత్తీర్ణత సాధించారు.

#### వంద శాంతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు

జిల్లావ్యాప్తంగా వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పరిషత్ పాఠశాలలు 123, మోడల్ పాఠశాలలు 8, కేజీబీవీ పాఠశాలలు 12, టీఎస్ రెసిడెన్షియల్ 1, బీసీ వెల్ఫేర్ 10, సోషల్ వెల్ఫేర్ 10 ఉన్నాయి. ఇందులో 296 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. మునిపల్లి మండలంలోని మోడల్ పాఠశాలలో రామ్ శ్రీజ 10 జిపిఏ, ఖమ్మం పల్లి పాఠశాలకు చెందిన అక్షయ 10 జీపీఏ, టి ఎస్ ఆర్ ఎస్ లింగంపల్లి పాఠశాల చెందిన సిద్ధార్థ 10 జీపీఏ కంకల్ పాఠశాలకు చెందిన దినేష్ 10 జీపీఏ సాధించారు.



## మే 8న పటాన్చెరులో కేసీఆర్ రోడ్ షో

- ఓటు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉంది
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మెదక్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా మే 8వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో జరగనుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు రోడ్ షోకు హాజరు కాబోతున్నట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ జన సమీకరణ చేయనున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి పనులను చూపెడుతూ ప్రజల ముందుకు వెళుతున్నామని, 5లో..

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

## వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి,



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 30 (జనంసాక్షి)**

పదవీవిరమణ పొందిన అధికారులు, శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి అన్నారు. వనపర్తి జిల్లా పానగల్ పోలీస్ స్టేషన్ లో పనిచేసిన పోలీస్ కానిస్టేబుల్ దొడ్ల పద్మనాభ రెడ్డి, పిసి 1295 1989 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 35 సంవత్సరాల 3 నెలల 27 రోజుల సర్వీసు లో పోలీసు శాఖ కు అమూల్యమైన సేవలు అందించి మంగళవారం పదవి విరమణ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 0పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పదవి విరమణ పొందుతున్న పద్మనాభ రెడ్డి సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి 37 సంవత్సరాల పై చిలుకు సర్వీస్ పూర్తి చేసుకుని చేసిన సేవను మరువమని, పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ప్రజా రక్షణ కోసం వీరు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని ఎస్పీ అన్నారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి డ్యూటీ చేసి పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన కానిస్టేబుల్ కు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సెక్షన్ సూపర్డెంట్ ను ఆదేశించారు. మీకు ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజ, అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్ అప్పలనాయుడు, పానగల్ ఎస్ఐ వేణు, సూపరింటెండెంట్లు ఇంతియాజ్, అశోక్ శెట్టి, రాజేందర్ పాల్గొన్నారు.




## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఎస్డీఎం కాలేజ్ ఆఫ్ లాపై చర్యలు తీసుకోవాలి

### కళాశాల ముందు ఆందోళనకు దిగిన విద్యార్థులు

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 30 (జనంసాక్షి)**

వనపర్తి పట్టణం పీర్లగుట్టలో నూతనంగా ఏర్పడిన ఎస్డీఎం కాలేజ్ ఆఫ్ లా ఎటువంటి అనుమతులు లేకుండా కాలేజీ నడుస్తున్న యూనివర్సిటీ అధికారులు తనిఖీలు చేయకుండానే అనుమతులు ఇచ్చి, విద్యార్థులతో డెవలప్మెంట్ ఫీజు పదివేలు, అటెండెన్స్ ఫీజు, ఇతర రకరకాల పేర్లతో ఫీజులు విద్యార్థులతో అక్రమంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని, కాలేజీ ఎదుట ఆందోళన చేసిన విద్యార్థులను పోలీసులు అదుపుచేశారు. సమస్యను పరిష్కరించాలంటూ స్టేషన్లో విద్యార్థులు కళాశాల పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వారికి మద్దతుగా 24 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్ లా కాలేజ్ స్టూడెంట్ కళ్యాణ్, గోపాలకృష్ణ,శరత్ గౌడ్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# కీళ్ల వ్యాధితో సతమతమవుతున్న గ్రామస్తులు



**చిన్న శంకరం పేట ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

చిన్న శంకరంపేట మండలంలోని మడూరు గ్రామంలో గత నెల రోజుల నుండి కీళ్లవ్యాధితో బాధపడుతున్నా నామమాత్రంగా గ్రామంలో మెడికల్ క్యాంపు పెట్టి చేతులు దులిపేసుకున్న వైద్య సిబ్బంది నెల క్రిందట వైద్య సిబ్బంది క్యాంపులు పెట్టినా ఇప్పటివరకు కీళ్ల నొప్పుల వ్యాధి తీవ్రత ఎక్కువగానే ఉన్నది కానీ తగ్గుముఖం పట్టలేదు. గ్రామస్తుల కోరిక మేరకు ఈరోజు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మడూరు గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఇట్టి వ్యాధి గురించి గ్రామంలో జిల్లా మలేరియా అధికారి విజయేందర్ లింగ్ స్టన్ డాక్టర్ సాయి సింధు డా క్టర్ హారిక గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎక్కడైనా వాటర్ జామ్ అయితే శుద్ధిగా ఉంచుకోవాలని డ్రైనేజీలలో నీరు నిలువ లేకుండా ఉండాలని గ్రామ కార్యదర్శికి సూచించారు. చెరువు నుండి నీరు పో లాలకు పోయే కాలువ లో గ్రామంలో నుండి ఉన్నందున అట్టి కాలువలో నీళ్ళు ఉన్నందున ఇట్టి కాల్వను సాఫ్ చేయాలని ఎంపీడీవో దామోదర్‌కు తెలియ జేశారు. వారం రోజులపాటు గ్రామంలోనే హెల్త్ క్యాంప్ నిర్వహించాలని వైద్యులను గ్రామస్తులు కోరారు. వారం రోజులపాటు వ్యాధికి సంబంధించిన టెస్టులు చేసి మందులు అందిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపిఓ కరిముల్లా, ఏపీవో రాజ్ కుమార్, సిహెచ్ఓ యాదగిరి, ఏల్టీ వంశీధర్ రెడ్డి, ఇమ్మానియే హెడ్ అసిస్టెంట్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ డేవిడ్, ఏఎన్ఎం ప్రియాంక, స్వప్న, ఆశా వర్కర్ సుజాత, లలిత, అనురాధ, విజయ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు, మాజీ సర్పంచ్ స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దత్తాత్రేయ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎంపి రావుల

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 30 (జనంసాక్షి)**

వనపర్తి నియోజకవర్గం సోలిపూర్ గ్రామములో గత పదిరోజులుగా జరుగుతున్న దత్తాత్రేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరిరోజు మాజీ పార్లమెంట్ సభ్యులు, రావుల చంద్రశేఖరరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి కృషి చేసిన కమిటీ సభ్యులను,ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ నిర్మాణ దాత జోషి గోపాలశర్మని రావుల చంద్రశేఖరరెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మశ్రీ బాలీశ్వర్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి,పురెందర్ రెడ్డి, నందిమల్ల అశోక్, బాలయ్య, బాలస్వామి, అమరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

### ఎంపీడీవో జగదీశ్వర చారికి ఘనంగా వీడ్కోలు సమావేశం

**వెల్దుర్తి ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

వెల్దుర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జగదీశ్వర చారి పదవీ విరమణ కార్యక్రమం వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. జడ్పిటిసి రమేష్ గౌడ్ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి ఆయనను శాలువాలు మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పనిసరిగా ఉంటుందని ఆ పదవిలో ఉన్నంతవరకు ఎన్ని మంచి పనులు చేశాము ఎంతమంది ప్రజల మన్నెల్ని పొందాము అన్నదే వారికి వారి జీవితంలో తీపి జ్ఞాపకాలుగా మిగులుతాయని వారు అన్నారు. జగదీశ్వర చారి మృదు సభావి అని ఎవరు ఏ పని చెప్పినా నొప్పించుకోకుండా ఆ పనిని బాధ్యతగా చేసేవాడని అందుకే ఆయన వీడ్కోలు సమావేశానికి పాపన్నపేట నిజాంపేట మండలాల నుండి అధికారులే కాకుండా ప్రజాప్రతినిధులు వచ్చి ఆయనను ఘనంగా సన్మానించారు. వారు చేసిన సేవలను ప్రతి ఒక్కరు కొనియాడి ఒక్కింటకంటతడి కూడా పెట్టుకున్నారు జగదీశ్వర చారి శేష జీవితం సంపూర్ణ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో తులతూగాలని వచ్చిన వారందరూ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



**చిన్న శంకరంపేట ఏప్రిల్ 30 జనం సాక్షి**

చిన్న శంకరంపేట మండలంలోని కామారం గ్రామంలో బిజెపికి ఓటు వేయాలని ఉపాధి హామీ కూలీలతో మాట్లాడిన మండల అధ్యక్షుడు పోగుల రాజు. ఈ కార్యక్రమంలో కామరం బూత్ అధ్యక్షుడు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి దశరథ్, శక్తి కేంద్ర ఇన్చార్జి శ్రీనివాస్, యువమోర్చ జిల్లా నాయకులు మధు, బాబు తదితరులు పాల్గొన్నారు,

## తూప్రాన్ గీత స్కూల్‌లో ఏడుగురికి 10 జీపీఏ ఫలితాలు

**తూప్రాన్ ఏప్రిల్ 30 (జనం సాక్షి):**

పదవతరగతి పరీక్షా ఫలితాలలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు మరోసారి అత్యుత్తమ ఫలితాలతో 100% ఉత్తీర్ణత సాధించారని అందుకు పాఠశాల ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల శ్రమకు తగ్గ ఫలితం రావడం అభినందనీయమని పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు తెలిపారు. ఏడుగురు విద్యార్థులు పదికి పది జి.పి.ఏ సాధించగా. మరో పదిహేను మంది విద్యార్థులు 9.8 జిపిఏ సాధించారనీ తెలిపారు గీత స్కూల్ ప్రారంభించినప్పటి నుండి తమ పాఠశాలలో విద్యార్థులు అంకుటిత భావంతో చక్కటి క్రమశిక్షణతో నిరంతర ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం తీసుకునే చర్యలతో విద్యార్థుల అత్యున్నత ఫలితాలుఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్ పర్సన్ ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త ప్రిన్సిపాల్ వెంకటకృష్ణారావు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. తమ పిల్లలు సాధించిన అత్యుత్తమ ఫలితాల పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



# సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

## సిఐ రాజేందర్ రెడ్డి

**మఖ్తల్ ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, నర్వ %ూ×% కురుమయ్య లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం నర్వ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన రాంపూర్, లంకాల గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయవలసిన బందోబస్తు సంబంధించిన వివరాలను మరియు అక్కడ కావలసిన



అవసరాలను కరెంటు, టాయిలెట్స్, కాంపౌండ్, మంచినీరు మొదలగు సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. కావున గ్రామాలలో ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉండాలని అన్నారు. అల్లర్లు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలంతా సామరస్యంగా ఉండి పోలీసు వారికి సహకరించాలని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్వ ఎస్సై కుర్మయ్య, సెక్రటరీ, గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో అగ్రగామి శ్రీ కృష్ణవేణి జూనియర్ కళాశాల

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 30 (జనం సాక్షి)**



2024వ సంవత్సరం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల యందు అన్ని గ్రూపులలో శ్రీ కృష్ణవేణి కళాశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు అధిక మార్కులు సాధించడం ద్వారా జిల్లా టాప్ ర్యాంకులను పొందడం జరిగింది. అధిక ఉత్తీర్ణత శాతం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు,సహకరించిన తల్లిదండ్రులకు, కృషి చేసిన అధ్యాపక బృందానికి కళాశాల యాజమాన్యం తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలపారు.



# మాకు వద్దు ఈ ప్రత్యేక అధికారులు

## అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన జడ్పీటీసీ రమేష్ గౌడ్

**వెల్దుర్తి ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి హాజరయ్యారు. మండలంలో నెలకొన్న పలు సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలన్నీ కుంటుపడుతున్నాయని అధికారులు కేవలం ఆఫీసులకు మాత్రమే పరిమితమయ్యారని ఎక్కడ కూడా గ్రామాలలో వారి పర్యవేక్షణ కరువైందని జెడ్పీటీసీ రమేష్ గౌడ్ వారి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న వేసవి దృశ్య ప్రజలకు త్రాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. హరితహారంలో పెట్టిన చెట్లను విద్యుత్ అధికారులు పూర్తిగా నరికి వేస్తున్నారని ఎంతో కష్టపడి చెట్లను నాటితే వీరు ఆ విధంగా చేయడం ఎంత మటుకు సమంజసమని ఆయన అన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ పై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు అంగన్వాడి స్కూల్లో ఆమె పర్యవేక్షణ కరువైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

# మరణించిన పోలీసు కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించిన జిల్లా ఎస్పీ

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 30 (జనం సాక్షి)**



అనారోగ్యంతో మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రితిరాజ్ భద్రత ఎక్స్ గ్రేషియ క్రింద 8,00,000/- రూపాయల ఆర్థికసాయాన్ని అందజేసారు. జిల్లాలోని ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఏ. అయ్యన్న గత సంవత్సరం డిసెంబర్ నెలలో హార్ట్ ఎటాక్‌తో మరణించగా వారి కుటుంబ సభ్యులకు భద్రత ఎక్స్ గ్రేషియ క్రింద 8 లక్షల రూపాయల చెక్‌ను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను, వారి కుమారుల విద్యా అభ్యసన వివరాలను తెలుసుకొని మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓని ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఏఓ సతీష్ కుమార్, సూపరింటెండెంట్ నాగేంద్ర కుమార్, ఏఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రముఖ పట్టణాలలో సెల్ బే షోరూంలు ఏర్పాటు

## వివో తెలంగాణ ఆంధ్ర జనరల్ మేనేజర్ సతీష్ భార్గవ్

**తూప్రాన్ ఏప్రిల్ 30 (జనం సాక్షి):**

తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో అన్ని ముఖ్య పట్టణాలలో సెల్ బే మల్టీ బ్రాండ్ మొబైల్ షోరూమ్‌లను ప్రారంభిస్తుందని వివో జనరల్ మేనేజర్ సతీష్ భార్గవ్ తెలిపారు. తూప్రాన్‌లో సెల్ బే మల్టీ బ్రాండ్ రిటైల్ షోరూమ్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు అన్ని రకాల సెల్ఫోన్ మొబైల్ హ్యాండ్ సెట్లు అన్ని కంపెనీలకు చెందిన ఉపకారణాలు టీవీలు స్మార్ట్‌ఫోన్లు వాచ్లు వ్యక్తిగత ఉపకరణాలు మొదలైన అన్ని వస్తువులు స్వచ్ఛమైన ధరలకు సెల్ఫీ షోరూంలో అందిస్తున్నామని తెలిపారు అన్ని రకాల ఫైనాన్స్ సౌకర్యాలు షోరూంలో అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ప్రారంభోత్సవ సందర్భంగా ప్రతి కస్టమర్‌ను సంతృ పరిశీలన ఉద్దేశంతో ప్రత్యేక డిస్కౌంట్లు



ఇస్తున్నామని తెలిపారు. సెల్ బే వైస్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని ప్రముఖ పట్టణాలలో సెలవే షో రూమ్లను ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ షో రూమ్లలో ప్రత్యేక మెరుగైన ఆఫర్లను అందించడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. మెదక్ జిల్ల తూప్రాన్ మున్సిపల్ మరియు మండల పరిధి గ్రామాల ప్రజలు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని యాజమాన్యం తెలిపారు. అధునాతర కాలంలో అద్భుతమైన ఫోన్ లు సరసమైన ధరలకు ఫోనుకు సంబంధిత పరికరాలు దొరుకుతాయి. ఇయంఐ. జీరో డౌన్ పెమెంట్‌తో ఆధార్‌ను అనుసంధనం చేస్తు నూతన ఫోన్లు ఇస్తామని తెలిపారు. షావోమి, సాంసంగ్, వివో, ఒప్పో, ఆపిల్ ఫోన్లు సరసమైన ధరలకు లభిస్తాయి. ఈ అవకాశాన్ని మున్సిపల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగ పరచుకోగల రు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా వివో జనరల్ మేనేజర్ సతీష్ భార్గవ్, షావోమి ఏపిటిఎస్. హెడ్ ఆన్వర్, సెల్‌బి మేనేజింగ్ డైరెక్టర్ సోమ నాగరాజు ఉపాధ్యక్షులు కృష్ణ ప్రసాద్ ఎండి సుహాన్ నల్లచెరువు మార్కెటింగ్ డైరెక్టర్ సుదీప్ నల్లచెరువు గోపి ఫైనాన్స్ సంస్థ అధికారులు, సెల్‌బే టీం సభ్యులు, బ్రాండ్ అధికారులు, కుటుంబ సభ్యులు స్నేహితులు కష్టమర్లు తదితరులు పాల్గొన్నారు. ప్రాంత మహెూత్సవ సందర్భంగా ప్రత్యేక కూపన్లను ఇస్తూ బహుమతులను అందజేశారు.

# మండలంలో కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల విస్తృత ప్రచారం



**కోహెడ ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

మండలంలోని వింజపల్లి, రామచంద్రా పూర్, వరికోలు, విజయనగర కాలని, నారాయణపూర్, గొట్లమిట్ట, తీగలకుంట పల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ మంగళవారం విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మండల ముఖ్య నాయకులు ఈ పార్లమెంటు ఎన్నికలలో అనుసరించిన వ్యూహాలపైన, విధానాలపైన చర్చించి, వారికి దిశ నిర్దేశం చేశారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసిన వాటి గూర్చి అలాగే ఇవ్వబోయే పథకాల హామీల అమలు గూర్చి తెలియచేసి వచ్చే ఎన్నికల్లో మన పార్లమెంటు ఎంపి అభ్యర్థి వేలిచాల రాజేందర్ రావు ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బస్వారాజు శంకర్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి,సీనియర్ నాయకులు బండిపల్లి నారాయణ గౌడ్, రవీందర్, బందెల బాలకిషన్, ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత నాయకులు దూలం శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జి రఫీ ,గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితుడికి మొబైల్ ఫోన్‌ను అందజేసిన సీఐ

**మక్తల్ ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలో నర్వకు చెందిన పి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి సెల్ ఫోన్‌ను పోగొట్టుకొని నర్వ పోలీసుల సహాయంతో పోర్టల్‌లో అప్లై చేయగా నర్వ పోలీసులు ఆధునిక టెక్నాలజీ ఆధారంగా సెల్ ఫోన్‌ను రికవరి చేసి మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై కుర్మయ్య మంగళవారం బాధితునికి మొబైల్ ఫోన్ ను అప్పగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సీఈఐఆర్‌లో పోర్టల్ ద్వారా పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్‌ని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలు సీఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని సిఐ తెలియజేశారు.

# టిడిపికి వినయ మిత్ర యాదవ్ రాజీనామా

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్30(జనం సాక్షి):**
టిడిపి పార్టీ సభ్యత్వానికి నారాయణపేట నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ మిత్ర యాదవ్ మంగళవారం రాజీనామా చేశారు. పార్టీ తనకు ఎన్నోపదవులు కట్టబెట్టింది అందుకు కృతజ్ఞతలు తెలిపారు కానీ గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి పార్టీ విధానాలు సరిగ్గా లేవని విమర్శించారు. తెలంగాణాలో కనీసం వొక్క ఎంపి స్థానం కూడా పోటి చేయకపోవడం కేవలం ఆంధ్రా ప్రయోజనాలకే పార్టీ పనిచేస్తున్నట్లు ఉందని అన్నారు. తెలంగాణ తెలుగు దేశం పార్టీ శ్రేణులను



రాజకీయ కూలీలుగా వాడుకుంటున్నారు. అన్న భావన నాలో కలుగుతుందనీ పేర్కొన్నారు. లేకపోతే గత ఎమ్మెల్యే ఎన్నికలలో ఇక్కడ స్థిరపడ్డ స్థానికేతరులు జనసేన ,బి,జే, పి, లకు ఓటు వేయొద్దని సోషియల్ మీడియాలో పోస్ట్ పెట్టారనీ ప్రస్తుతం అదే జానసేన,బి, జే, పి,లతో ఆంధ్రాలో పొత్తు పెట్టుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తెలుగు దేశం పార్టీ అదే స్థానికేతరులు తెలుగు దేశం పార్టీ శ్రేణులు ఆంధ్రాలో జానసేనా, బిజెపిలతో పొత్తు తెలంగాణాలో కాంగ్రెస్‌నుపై కెత్తు అన్నచందాన సోషియల్ మీడియాలో పోస్టలు పెడుతున్నారనీ అన్నారు. ఈ తతంగాన్ని తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఇలాంటి పోస్టులు పెట్టే వారిని నివారించలేక పోవడం వల్ల తెలంగాణ తెలుగు దేశం పార్టీ శ్రేణులు సందిగ్ధంలో పడ్డారన్నారు. వొక సామాన్య కార్యకర్తగా వున్న నాకు పార్టీలో పలు కీలక పదవులు భాద్యతలు అప్పగించి నన్ను ప్రోత్సహించిన మీకు పార్టీకి కృతజ్ఞుడనను అన్నారు. నేను ఎంతో మానసిక సంఘర్షణకు గురి అయ్యి పార్టీకి రాజీనామా చేస్తున్నాననీ తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.



## బీజేపీ ఇంటింటి ప్రచారంలో బీజేపీ సీనియర్ నేత బత్తుల శంకర్ బాబు

**హుస్నాబాద్, ఏప్రిల్ 30(జనం సాక్షి)**
హుస్నాబాద్ పట్టణంలోని 19వ వార్డులో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ, పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బీజేపీ ఇంటింటి ప్రచారంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఎన్నికల ఇంచార్జ్ కస్తూరి భూంరెడ్డి, బీజేపీ సీనియర్ నేత, హుస్నాబాద్ మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఇంటింటికి తిరిగి, కరపత్రాలు పంపిణీ చేసి, ఓటర్లను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే 3వ ఆర్థిక వ్యవస్థగా భారత్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నరేంద్ర మోదీ శ్రమ, కష్ట ఫలితం, సంకల్పం ప్రపంచంలో భారత్ ను విశ్వగురువు స్థానానికి చేరుకునేలా చేయడమే, దేశ భద్రత, రక్షణ, మోదీ లక్ష్యమని, దాని కోసం నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని, వారితో పాటు మనం భాగస్వామి కావాలంటే మరోసారి భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాయకుంట చందు, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు కొంకటి కిశోర్, బూత్ అధ్యక్షులు మొలుగూరి గణేష్, బూత్ సభ్యులు ఆకారపు శ్రావణ్ కుమార్, బత్తుల తరుణ్, స్వాతి, ఆశా, స్రవంతి, రచన, తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించండి

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె అశోక్**

**చేర్యాల ఏప్రిల్ 30 (జనం సాక్షి):**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే ను ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ (బీఓసీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ పిలుపునిచ్చారు. కార్మికులు ఏకతాటిపైకి వచ్చి మెరుగైన పని పరిస్థితులు, న్యాయమైన వేతనాలు, ఇతర కార్మిక హక్కులను డిమాండ్ చేసిన రోజు మే1వ తేదీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే ను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని, ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కార్మిక సంఘాలు కార్మిక ఉద్యమాల యొక్క విజయాలను జరుపుకోవడానికి, పని పరిస్థితులలో మరింత మెరుగుదల కోసం పిలుపునిచ్చేందుకు కవాతులు, ర్యాలీలు, సభలు, సమావేశాలు మరియు ఇతర కార్యక్రమాలను మేడే సందర్భంగా నిర్వహిస్తాయని తెలిపారు. అనేక రకాల కార్మిక సమస్యలపై నిరసనలు, ప్రదర్శనలకు మేడే ఒక సందర్భమని, వేలాదిమంది కార్మికుల రక్తార్పణంతో జరిగిన కార్మిక ఉద్యమం మరియు కార్మిక సంఘీభావం దినంగా మేడే ఏర్పాటుకు దారితీసిందన్నారు. గ్రామ గ్రామాల ఎర్రజెండాలు ఎగురవేసి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## ఘనంగా హెల్త్ సూపర్ వైజర్ పదవీ విరమణ కార్యక్రమం

**సామ్రాజ్యలక్ష్మిని శాలువా పూలమాలలతో సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు**



**ఆత్మకూర్ / వనపర్తి ఏప్రిల్ 30 (జనం సాక్షి)**
వైద్య ఆరోగ్యశాఖలో హెల్త్ సూపర్వైజర్ గా పనిచేసిన సామ్రాజ్య లక్ష్మీ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ జిల్లా డిప్యూటీ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాయత్రి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ వైద్య శాఖలో సామ్రాజ్యలక్ష్మి అంకితభావంతో విధులు నిర్వహించారని కొనియాడారు అనంతరం డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ వైద్య శాఖలో సామ్రాజ్యలక్ష్మి తన విధులను అంకితభావంతో నిర్వహించి ఏనాడుపై అధికారుల చేత మాట పడకుండా ప్రజల మెప్పు పొందిందన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు గాయత్రి రవికుమార్ యాదవ్‌లు ఆమెను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సామ్రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తాను వైద్య శాఖలో సూపర్వైజర్ గా పని చేసిన నన్ని రోజులు నాకు సహకరించిన తోటి ఆశ వర్కర్లకు ఏఎన్ఎంలకు రుణపడి ఉంటారని ఆమె ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఆశ వర్కర్లు సామ్రాజ్యలక్ష్మిని శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులుతోపాటు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, సూపర్వైజర్ శ్రీరామ్, సుధాకర్, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, శాంతా సుశీల, పుష్ప, నిర్మల, సునీతలతోపాటు పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 10/10 జిపిఎ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**వెల్దుర్తి ఏప్రిల్ 30 (జనం సాక్షి)**



పదవ తరగతి పరీక్షల ఫలితాలు బుధవారం ప్రభుత్వం విడుదల చేయగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ప్రైవేటు దీటుగా ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్న హెచ్ జాష్ణవికి 9.7 జిపిఏ రాగా తెలుగు మీడియంలో ఎఅభిలాష్‌కు 9.7 జిపిఏ సాధించారు. మాసాయిపేట ప్రభుత్వ పాఠశాలలో96% కొప్పులపల్లి లో96% పోతిన్ పల్లి 100%పాఠశాలలో ఉత్తీర్ణ శాతం వెల్దుర్తి జడ్.పి.హెచ్.ఎస్ లో99% మంగళ పర్తి పరిధిలో100% కుకునూర్ లో97% బండ పోసాన్ పల్లి లో100% వెల్దుర్తి కేజీబీవీలో 100% మానేపల్లి లో 83% ఎంజె పిపాఠశాలలో 100% ఉత్తీర్ణత శాతం సాధించగా ఇదే పాఠశాలలో చదువుకుంటున్న మౌనిక నందినీలు 10/10 జిపిఏలు చింతమడకలో చదువుకున్నమరో వెల్దుర్తి విద్యార్థినిబిందు శ్రీ 9.7 జిపిఎ సాధించినట్లుమండల విద్యాధికారియాదగిరి తెలిపారు వెల్దుర్తి మాసాయిపేట మండలాలలో 97% ఉత్తీర్ణత శాతం సాధించినట్లు తెలిపారు.

## హుస్నాబాద్ నుండి హైదరాబాద్‌కు బస్ సర్వీసులు పునరుద్ధరించండి

### డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నేతలు



**హుస్నాబాద్, ఏప్రిల్ 30(జనం సాక్షి)**
హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రం నుండి నుంచి ప్రతి రోజూ ఉదయం 5 గంటలకు మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ వరకు నడిచే సూపర్ లగ్జరీ బస్ సర్వీసులను 25 రోజుల క్రితం హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు రద్దు చేసిన బస్సులను యదావిధిగా నడిపించాలి. అంతే కాకుండా నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు బస్ సౌకర్యం కల్పించాలని మంగళవారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్‌తో పాటు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య, సిపిఐ మండల నాయకులు పోదిల కుమారస్వామి, కోడముంజ రాజయ్యతో కలిసి డిఎంకు వినతిపత్రం సమర్పించారు.

## నర్సరీలలో పెద్ద మొక్కలను ట్రిమ్మింగ్ చేయాలి



**తూప్రాన్ ఏప్రిల్ 30( జనం సాక్షి) :**
గ్రామ నర్సరీలో పెరిగే పెద్ద మొక్కలను ట్రిమ్మింగ్ చేయాలని రాష్ట్ర ఫైనాన్షియల్ అధికారి శ్రీనివాస్ తెలిపారు మండలంలోని నాగులపల్లి లక్ష్మీ కుంట మరియు యావపూర్ గ్రామాలలో సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. పనిప్రదేశంలో నీడ నీరు సౌకర్యాలు పైన తనిఖీ చేశారు కూలీలకు ప్రతీ రోజు కనీస వేతనం 300రూపాయల పనిచేయాలని సూచించారు అలాగే నాగులాపల్లి యావపూర్ నర్సరీలు తనిఖీచేయడం తనిఖీ చేశారు పెద్ద మొక్కలను ట్రిమ్మింగ్ చేయమని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఏపీ డి బాలయ రాజేందర్ రెడ్డి ఎంపీడీవో ఎంపీ ఓ,పంచాయతి సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఓక్లీ ఇంటర్నేషనల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు భరత్ కుమార్**

**చేర్యాల ఏప్రిల్ 30 (జనం సాక్షి):**
ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న ఓక్లీ ఇంటర్నేషనల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ ఉపాధ్యక్షుడు తాడూరు భరత్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విక్రమ్ అధ్యక్షతన వహించగా చేర్యాల డివిజన్ ఉపాధ్యక్షుడు తాడూరు భరత్ కుమార్ మాట్లాడుతూ.. ఓక్లీ ఇంటర్నేషనల్ స్కూల్‌కు ఎలాంటి పర్మిషన్స్ లేకుండా పాఠశాల నడుపుతున్నారని ముందస్తు అడ్మిషన్స్ తీసుకుంటున్నారని తెలిపారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ఈ ముందస్తు అడ్మిషన్ తీసుకుంటున్న ఓక్లీ ఇంటర్నేషనల్ స్కూల్‌పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, హరి బాబు, లడ్డు, ఢిల్లీ నరేందర్, యోగేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి



## మిషన్ భగీరథ ఈ ఈ మెగా రెడ్డి

**వీపనగండ్ల, ఏప్రిల్ 30 (జనం సాక్షి).**

గోపల్ దిన్నె రిజర్వాయర్ లో ఉన్న నీటిని మామిడి పంటలు పండించే రైతులు రిజర్వాయర్ లో ఉన్న నీరును దృష్టిలో పెట్టుకొని పొదుపుగా వాడుకోవాలని మిషన్ భగీరథ ఈ ఈ మెగా రెడ్డి అన్నారు. మంగళవారం నాడు వీపనగండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో గోపల్ దిన్నె వీపనగండ్ల, కల్వరాల గ్రామాలకు సంబంధించి రిజర్వాయర్‌లో మోటర్లు ఉన్న రైతులతో సమావేశం నిర్వహించారు. గోపల్ దిన్నె రిజర్వాయర్ నుండి చిన్నంబావి మండల కేంద్రానికి త్రాగునీటి కోసం ఇంకా రెండు నెలల పైగా చిన్నంబావి మండల కేంద్రానికి వీపనగండ్ల లో ఉన్నటువంటి గోపల్ దీన్నే రిజర్వాయర్ నుండి త్రాగునీరు ప్రతి ఇంటికి సరఫరా చేయాలని అందుకే రైతులు తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉండాలి కనుక రిజర్వాయర్ లో మోటర్లు ఉన్న రైతులు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మిషన్ భగీరథ ఈ. ఈ. మెగా రెడ్డి అన్నారు. వెంటనే స్పందించిన రైతులు వరి పండించినటువంటి రైతులు వరి పంటలు కోతులు కోశామని అని ఇప్పుడు మామిడి తోటలకు మాత్రమే 15 రోజులకు ఒకసారి మామిడి తోటకు నీళ్లు వాడుకుంటున్నట్లు తెలియజేశారు. లేకపోతే మామిడి తోటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు అన్నారు. నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకుంటామని రైతులు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరలక్ష్మి ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏడి అగ్రికల్చర్ చంద్రశేఖర రావు పంచాయతీరాజ్ డిపిఓ రమణమూర్తి పంచాయతీ కార్యదర్శులు, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు మిషన్ భగీరథ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ పథకాలే దేశానికి ఆదర్శం

**మక్తల్ ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

మోడీ పథకాలే దేశానికి ఆదర్శమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అన్నారు. పాలమూరు బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ గెలుపు కోసం మంగళవారం భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 158, 160 బూతులలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, నియోజకవర్గం కన్వీనర్ కర్ని స్వామి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పాలమూరు ఎంపీగా అరుణమ్మను గెలిపించాలని కోరారు. ఎంపీగా డీకే అరుణమ్మను గెలిపిస్తే పాలమూరు ఎంతో అభివృద్ధి చెందుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బలరాం రెడ్డి, మల్లికార్జున, నాగప్ప, అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ కొండయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేంద్ర, బీజేవైఎం నాయకులు రాజు, కృష్ణమూర్తి, రాజు గౌడ్ పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా పదిలో 86.93 శాతం ఉత్తీర్ణత

## జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు

**వనపర్తి బ్యూరో ఏప్రిల్. 30 (జనం సాక్షి)**



పదవ తరగతిలో వనపర్తి జిల్లా నుండి 86.93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు నేడొక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రాష్ట్ర విద్యా శాఖ ద్వారా వెలువరించిన 10వ తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లా విద్యార్థులు 86.93 శాతం ఉత్తీర్ణత సాధించారని ఇది గత సంవత్సరం కంటే 5 శాతం ఎక్కువ అని తెలిపారు. జిల్లా నుండి 6888 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షకు హాజరు అవ్వగా 5988 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వనపర్తి జిల్లాలోని బి.సి. సంక్షేమ శాఖ వసతి గృహాల్లో చదువుకుంటూ పరీక్షలు రాసిన 297 మందికి 297 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో అమ్మాయిలు 3397 మంది ఉత్తీర్ణత సాధించగా 2591 మంది అబ్బాయిలు పాస్ అయ్యారు. వనపర్తి జిల్లాలోని కేజిబిలో 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

# అడవి సత్యారం ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్‌కు ఉపాధి కూలీల ఫిర్యాదు విచారణ చేపట్టిన ఎంపీడీఓ

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 30 (జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా మాగనూరు మండలం అడవి సత్యారం ఫీల్డ్ అసిస్టెంట్ నవకాంత్ రెడ్డి ఉపాధి హామీ పథకం పనుల్లో అంతులేని అవినీతికి పాల్పదిన సంఘటనపై విచారణ జరిపి కూలీలకు, రైతులకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతిపై జిల్లా కలెక్టర్ స్పందించి అవినీతిని అరికట్టి కూలీలకు న్యాయం చేయాలని దండు కున్న అవినీతి డబ్బులను కక్కించాలని కోరారు.

## ఎంపీడీఓ విచారణ

అడవి సత్యారం ఫీల్డ్ అసిస్టెంట్ నవకాంత్ రెడ్డి పై వచ్చిన అవినీతిపై వచ్చిన ఫిర్యాదుపై మంగళవారం మాగనూర్ ఎంపీడీఓ జయపాల్ రెడ్డి విచారణ జరిపారు. విచారణలో పలువురు కూలీలను విచారిస్తే కులి చెల్లింపులో అవినీతి జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు జనం సాక్షికి తెలిపారు. ఎన్నికల తరువాత సమగ్ర విచారణ జరిపి పై అధికారులకు నివేదిస్తానని తెలిపారు.

# సింగారంలో బీజేపీ ఇంటింటి ప్రచారం



**నారాయణపేట మండలం ఏప్రిల్30 (జనం సాక్షి)**

దేశ భద్రత, దేశం అభివృద్ధి, మంచి పాలన అందించే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ్ పాండురెడ్డి అన్నారు. నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో మంగళవారం బీజేపీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బూత్ కన్వీనర్ రతంగ్ పాండురెడ్డి పాల్గొని ప్రచారం చేశారు. బూత్ స్థాయిలో ఇంటింటికీ తిరుగుతూ బీజేపీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంత రం కాట్రోని చెరువులో పనిచేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్లీ మోడీ ప్రభుత్వం రావాలంటే లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్ నగర్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి డికే అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్, బూత్ కన్వీనర్ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి,బూత్ అధ్యక్షులు క్రిష్ణపార్, ఉషప్ప, కార్యకర్తలు నగేష్, బోర్ల నర్సింహులు, సిద్దప్ప, తిమ్మారెడ్డి, రవికుమార్, నరేందర్ రెడ్డి,చంద్రకాంత్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన

**వనపర్తి బ్యూరో ఏప్రిల్30 (జనంసాక్షి)**



వనపర్తి నియోజకవర్గంలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి అభినందించారు. పదవ తరగతి తర్వాత ఉన్నత చదువులకు విద్యార్థులందరూ ఉన్నత మంచి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సరైన మార్గంలో వెళ్లాలని మనిషి అభివృద్ధికి మంచి మార్గం పదవ తరగతి తర్వాత తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగిన తల్లిదండ్రులను గురువులకు సొంత గ్రామాన్ని మర్చిపోకూడదని వారికి మంచి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.



# పదో తరగతి ఫలితాలు

## కృషివేణి విద్యార్థుల ప్రభంజనం

**మక్తల్ ఏప్రిల్ 30 (జనంసాక్షి)**

పదో తరగతి ఫలితాల్లో కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు మరోసారి తన సత్తాను చాటి మక్తల్ పట్టణంలో తమకు ఎవరు సాటి రారని నిరూపించుకున్నారు. మొత్తం 65 మంది విద్యార్థులకు గాను 65 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రోజా మరియు అమూల్య అనే విద్యార్థినిలు 10/10 జిపిఎ సాధించారు. అలాగే 9.8 నలుగురు, 9.7 ఐదు మంది, 9.5 ఆరుగురు, 9.3 ముగ్గురు, 9.2 ఆరుగురు, 9.0 ముగ్గురు విద్యార్థులు సాధించి ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచారు. పాఠశాల 2008లో ప్రారంభించినప్పుడు నుండి ఇప్పటివరకు విశిష్ట ఫలితాలు సాధించి మక్తల్ పట్టణంలో మొదటి స్థానంలో నిలిచింది. అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి మరియు విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల చైర్మన్ యంయం షరీఫ్ డైరెక్టర్ తిరుపతి రెడ్డి మరియు ప్రిన్సిపాల్ భాస్కర్ గౌడ్ అభినందించారు.

# మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తా

మొదటి పేజీ తరువాయి..

దీంతో నీలం మధు ఆ ప్రచార వాహనాన్ని చూపిస్తూ.. కలెక్టర్ గా ఉన్న సమయంలో వెంకట్రాంరెడ్డి రైతులకు చేసిన అన్యాయాలను వివరించారు. ఇలాంటి మోసకరికి బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఇచ్చిందని, ఇలాంటి వ్యక్తికి ఓటు ఎలా వేస్తారో ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక కొన్ని శాఖలలో ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. గత పాలకులు యువతకు ఉద్యోగాల పేరిట మోసం చేశారని దుయ్యబట్టారు. పార్లమెంట్ ఎన్నికలలో యువత ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో మండల అధ్యక్షులువై. ప్రభు. ఎంపీపీ మనోజ్ రెడ్డి, కొండాపూర్ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి నరసింహారెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్ ,పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, గ్రామాల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మే 8న పటాన్చెరులో కేసీఆర్ రోడ్ షో

మొదటి పేజీ తరువాయి..

ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. మెదక్ గడ్డ బిఆర్ఎస్ పార్టీ అడ్డ అని, రికార్డు మెజార్టీతో వెంకట్రామిరెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు. ఇదిలా ఉండగా.. కెసిఆర్ రోడ్ షో ను పరిష్కరించుకొని మంగళవారం పటాన్చెరు మండల పరిధిలోని ఇంద్రేశం, పెద్దకంజర్ల, చిన్న కంజర్ల, ఐనోలు, రామేశ్వరంబండ, బచ్చుగూడెం, పోచారం గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్ల పరిధిలోని ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేయాలని కోరారు. దశాభి కాలంలో పటాన్చెరు నియోజకవర్గాన్ని 9వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని, ఓటు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో డాక్టర్ గిరిజ షెట్కార్

నాగిల్ గిద్ద ఏప్రిల్ 30 (జనం సాక్షి)

జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ శెట్కార్ గెలుపు కోసం ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ డాక్టర్ గిరిజ షెట్కార్ ప్రచారం నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి సంగీతజితేంద్రనాథ్ షెట్కార్‌తో కలిసి మంగళవారం బ్రాహ్మణ గల్లీలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పైన అవగాహన కల్పిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాగైతే అధికారంలో ఉండి మనకు పథకాలను అందిస్తున్నదో కేంద్రంలో కూడా మన ప్రభుత్వం రావాలంటే జహీరాబాద్ పార్లమెంట్ సురేష్ షెట్కార్ ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. జరగబోయే పార్లమెంటు ఎలక్షన్లో అత్యధిక మెజారిటీతో సురేష్ షెట్కర్ ని గెలిపించాలని కోరుతున్నారు. వారితో నాగలి నాగలిగిద్ద మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాణిక్ రావు పటేల్, కాంగ్రెస్ నాగల గిద్ద మండలం యువ నాయకులు సంతోష్ పాటిల్, శాంతియ్య స్వామి, ఓంకార్, ఖలేదు, రహీం, పండరి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలతో సమావేశం

### రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేశ్ షెట్కార్

నాగల్గిద్ద ఏప్రిల్ 30 (జనం సాక్షి)

జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేశ్ షెట్కర్ మంగళవారం నారాయణఖేడ్ మండల గంగపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వచ్చింది అని ఉపాధి హామీ ని బీజేపీ,బి ఆర్ ఎస్ నిర్వీర్యం చేశాయని అన్నారు. రానున్న రోజుల్లో ఉపాధి హామీ కూలీలకు జీవిత భీమా,అలాగే రోజువారీ వేతనం రూ. 400 వరకు పెంచుతామని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ 3వ నెంబర్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. వారితో గ్రామ పెద్దలు మల్గొండ, జ్ఞానేశ్వర్, గాల్ గౌండా, అశోక్, సాయి, భీం గౌండా,గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## మోడీ సభకు తరలి వెళ్లిన భాజపా నాయకులు

సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 30 (జనం సాక్షి)



సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గం శివారులో ఏర్పాటు చేసిన మోడీ బహిరంగ సభకు మునిపల్లి మండల బీజెపి నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండల నాయకులు చీలపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలం లోని వివిధ గ్రామాల నుంచి భారతీయ జనతా పార్టీనాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మెదక్, జయరాబాద్ పార్లమెంట్ స్థానాలకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులైన బీబీ పాటిల్, రఘునందన్ రావు గెలవడం ఖాయమన్నారు. దేశంలో మోడీ ప్రభంజనం కొనసాగుతుందని దేశవ్యాప్తంగా బిజెపికి 400 పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంటుందని జోష్యం చెప్పారు. మోడీ రాకతోఉమ్మడి మెదక్ జిల్లాపార్లమెంటు స్థానాలలోని ప్రజల్లోజోష్ పెరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిజెపి పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు

రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి

సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 30, (జనం సాక్షి):

మెదక్ పార్లమెంటు ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి అన్నారు. మంగళవారం చిట్కుల్ లోని ఎంపీ అభ్యర్థి నీలం మధు క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ సెక్రెటరీ,మెదక్ పార్లమెంటు ఇంచార్జ్ విశ్వనాద్ తో కలిసి దీపాదాస్ మున్షి ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని, ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాయకులకు ఆమె వివరించారు. అలాగే పార్టీ కొరకు కష్టపడిన వారిని పార్టీ అధినాయకత్వం ఎప్పుడు గుర్తుంచుకుంటుందని వారికి సముచితమైన స్థానం కల్పిస్తుంది అన్నారు. ఈ



ఎంపీ ఎలక్షన్స్‌లో ప్రతి ఒక్కరు తను అభ్యర్థిగా ఊహించుకొని పనిచేయాలని ఆమె ముఖ్య నాయకులకు సూచించారు. దేశానికి ప్రధానిగా రాహుల్ గాంధీ రావడం ఖాయం అన్నారు. ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో ఎదుటివారిని గుర్తించి వారి ఎత్తుగడలను గుర్తించే ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె సూచించారు. ఈ సమావేశానికి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సంగారెడ్డి డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపదాస్ మున్షి ఎన్నికల వేళ స్టాటజీ ఎలా ఉండాలన్న దానిపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలకు కొద్దిరోజులే గడువు ఉందని, ఈ పది రోజులు శ్రమించాలని సూచించారు. అలాగే కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో పటాన్ చెరు ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ ఇన్చార్జి తూముకుంట నర్సిరెడ్డి, దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, సిద్దిపేట ఇంచార్జి ఇన్చార్జి పూజల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలే గుర్తింపునిస్తాయి

## ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి

### ఐసిడిఎస్ సిడిపిఓ రేణుక పాటిల్

సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 30 (జనం సాక్షి)

ప్రభుత్వ ఉద్యోగంలో విధి నిర్వహణలో తాము చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఐసిడిఎస్ సిడిపిఓ రేణుక పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బెజగం రత్నమాల పదవి విరమణ కార్యక్రమం కుటుంబ సభ్యులు శ్రీనివాస్ ప్రసన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ రేణుక పాటిల్ హాజరై మాట్లాడారు. ఉద్యోగం చేస్తున్నప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పదని ఉద్యోగం చేస్తున్న సమయంలో తాము చేసిన సేవలే ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. బెజుగం రత్నమాల అంగన్వాడి టీచర్ నుండి గ్రేడ్ 1 సూపర్వైజర్ వరకు కష్టపడి పైకి వచ్చిందన్నారు. 1997 7 సంవత్సరాల పాటు ఐసిడిఎస్ సదాశివపేట ప్రాజెక్టు పరిధిలో గ్రేడ్ 1 సూపర్వైజర్ వరకు ఎలాంటి మచ్చలేని అధికారిగా పేరు తెచ్చుకుందని కొనియాడారు. పదవి విరమణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న సుమారు 500 మంది హాజరై రత్నమాల



చేసిన సేవలను కొనియాడారు. అనంతరం శాలువా, పూలమాల, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ అధికారులు, సూపర్వైజర్లు, అంగన్వాడి ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో వెల్దుర్తి మండల అభివృద్ధి



- కోటిన్నర మండల పరిషత్ నిధులు మంజూరు
- తన మిగిలిన పదవీకాలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- ఎంపీపీ హనుమన్న గారి స్వరూప నరేందర్ రెడ్డి

వెల్దుర్తి ఏప్రిల్ 30 (జనం సాక్షి)

అందరి సహకారంతో వెల్దుర్తి మండలాన్ని రూ కోటిన్నర మండల పరిషత్ నిధులతో అభివృద్ధి చేశానని వెల్దుర్తి ఎంపీపీ హనుమన్న గారి స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు. సాధారణ గృహిణిగా ఉన్న తాను తన భర్త నరేందర్ రెడ్డి సహకారంతో మండల పరిషత్ పదవిని చేపట్టానని అన్నారు తన మామగారైన స్వర్గీయ మానేపల్లి మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి రాజకీయ లక్షణాలు అలవర్చుకున్న భర్త నరేందర్ రెడ్డి వ్యాపార రంగాలలో రాణిస్తూ మొదటగా తన పుట్టిన గ్రామానికి సేవ చేద్దామని రాజకీయ అరంగేట్రం చేశారని ఆ క్రమంలోని అప్పట్లో వచ్చిన ఎంపీటీసీ ఎన్నికల్లో తమ గ్రామానికి ఓసి మహిళ ఎంపిటిసి రాగా తనను ఎంపీటీసీగా బరిలో ఉంచడం వెల్దుర్తి మండల పరిషత్ అధ్యక్ష స్థానం ఓసి జనరల్ కావడంతో తాను గెలిచి అప్పటి పరిస్థితుల్లో ఎంపీపీని అయ్యానని ఆమె అన్నారు. మండల ప్రజలు తనకు ఈ పదవి ఇచ్చిన అదృష్టంగా భావించి ప్రజాసేవలో ముందుకెళ్తున్నామన్నారు. నా నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల పదవీకాలంలో గత ప్రభుత్వంలోనూ అప్పటి ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతో మండలంలో జరిగిన పలు వందలాది కోట్ల అభివృద్ధి పనుల్లో పాలుపంచుకున్నానని ఆమె అన్నారు. మారిన రాజకీయ సమీకరణలతో ప్రస్తుత అధికార పార్టీలో కూడా జరిగే అభివృద్ధి పనుల్లో తను భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. మూడు నెలల పదవీకాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో మండలంలో మిగిలి ఉన్న మండలంలో మిగిలి ఉన్న మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేసేలా తమ వంతు సహకారం అందిస్తామని ఆమె అన్నారు.

## సదాశివపేట మండలంలో పదవ తరగతి 96% ఉత్తీర్ణత

**ముగ్గురు బాలికలు 10 జిపిఏ సాధించారు**

**9 పాఠశాలలో 100% ఉత్తీర్ణత**

**డి.అంజయ్య మండల విద్యాధికారి**

సదాశివపేట ఏప్రిల్ 30 (జనం సాక్షి):

తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు 10వ తరగతి ఫలితాలు ప్రకటించారు. సదాశివపేట మండలంలో 96% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 732 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరయి పరీక్షలు వ్రాయగా అందులో 702 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 30 మంది విద్యార్థులు ఫెయిలయ్యారన్నారు తొమ్మిది పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాపూర్, ఆత్మకూర్, పెద్దాపూర్, వెల్టూర్, వెంకటాపూర్, కొల్కూర్, ఆరూర్, కేజీబీవీ సదాశివపేట, బీసీ గురుకుల సదాశివపేట పాఠశాలలు ఉన్నాయన్నారు. 10 జీపీఏ సాధించిన ముగ్గురు బాలికలు మేఘన, మహేశ్వరి, సాహితి వీరు బీసీ గురుకుల పాఠశాల సదాశివపేట కు చెందిన విద్యార్థులు. మంచి ఫలితాల కోసం కృషిచేసిన ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మండల విద్యాధికారి డి అంజయ్య అభినందనలు తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో ఇటిక్యాల మండలంలో 91.29% ఉత్తీర్ణత





**అలంపూర్ ఏప్రిల్ 30(జనం సాక్షి)**

గత నెల 18 నుండి 30 తారీకు వరకు నిర్వహించిన పదవ తరగతి పరీక్షల ఫలితాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులు కలిపి 613 మంది పరీక్షకు హాజరవ్వగా 559 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 52 మంది విద్యార్థులు ఫెయిల్ అయి మొత్తము మండల పరిధిలో 91.19 శాతము ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి రాజు తెలిపారు.మండల పరిధిలో 13 జిల్లా పరిషత్ హై స్కూల్, ఒక కేజీబీవీ పాఠశాలల్లో బాలురు 150 మంది, బాలికలు 151 మంది మొత్తం 301 మంది పరీక్షలకు హాజరవ్వగా వారిలో 119 మంది బాలురు, 128 మంది బాలికలు మొత్తం 247 మంది ఉత్తీర్ణత సాధించారు. 31 మంది బాలురు , 21 మంది బాలికలు మొత్తం 52 మంది ఫెయిల్ అయి 82.05 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల పరిధిలో మూడు గురుకుల పాఠశాలల విద్యార్థులు 227 మంది పరీక్షకు హాజరవ్వగా 227 మంది విద్యార్థులు పాసై 100% ఉత్తీర్ణత సాధించారు.రెండు ప్రైవేటు పాఠశాలల్లో 57 మంది బాలురు 28 మంది బాలికలు మొత్తం 85 మంది పరీక్షకు హాజరవ్వగా మొత్తం 85 మంది పాసై 100% ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ పాఠశాలలో చదివి పరీక్షకు హాజరై మండల స్థాయిలో మొదటి అత్యధిక జిపిఏ 9.8 సాధించిన బి.ఇందు. పెద్ద దిన్నె గ్రామం, రెండవ అత్యధిక 9.7 సాధించిన చిన్నారిని మండల విద్యాధికారి రాజు ప్రత్యేకంగా అభినందించారు. వారితోపాటు వివిధ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరిని , విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయులందరినీ మండల విద్యాధికారి రాజు అభినందించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందకుండా మళ్లీ రాబోయే పరీక్షలలో కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని ఎంఈఓ రాజు విద్యార్థులకు సూచించారు.

# కంట్రోల్ రూమ్, స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు



**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్30(జనం సాక్షి):**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాకు నియమించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామి మంగళవారం నారాయణ పేట కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ డిస్టిక్ కంట్రోల్ రూమ్, సువిధ,సి విజిల్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని, సోషల్ మీడియా, తదితర విభాగాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగా జిల్లాకు వచ్చిన ఎన్నికల పరిశీలకులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టరు, ట్రైనీ కలెక్టర్‌లు పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు ఇద్దరూ కలెక్టరేట్‌లోని మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, సోషల్ మీడియా ద్వారా ఇచ్చిన ప్రకటనల గుర్తింపు, పెయిడ్ న్యూస్ స్కానింగ్, రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తదితర రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం సోషల్ మీడియా విభాగాన్ని సందర్శించి సోషల్ మీడియా పోస్టింగ్‌లను పరిశీలన చేశారు.ఆ తర్వాత సువిధ ద్వారా ఇచ్చే అనుమతులు, సి-విజిల్ యాప్ కు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం, తదితర విభాగాల సందర్శన సందర్భంగా ఆయా రిజిస్టర్ లను తనిఖీ చేసి తెలుసుకున్నారు.గ్రీవెన్స్ కమిటీ లో ఇంతవరకు నమోదు చేసిన ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు జిల్లా కేంద్రానికి సమీపంలోని దత్త బృందావన్ బిఈడి కాలేజీలో ఏర్పాటు చేసిన రెండు స్ట్రాంగ్ రూములను పరిశీలించారు.ఈవీఎంల రాండమైజేషన్, స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుమోహన్, నారాయణపేట, మక్తల్ తహసిల్దార్లు రాణా ప్రతాప్, సువర్ణ రాజు, డి పిఆర్ఓ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీల్లో 83,000/- రూపాయలు పట్టివేత



**కృష్ణ. ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కృష్ణ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని చేగుంట చెక్ పోస్ట్ వద్ద మంగళవారం కేంద్ర సాయుధ బలగాలు, పోలిసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. గుడెబల్లూర్ జాతర నుండి గుడ్లగుంటకు వెళుతున్న శివు తండ్రి పేరు మ్యాకల్ హనుమంతు కర్ణాటక గుడ్లగుంట గ్రామానికి చెందిన వ్యక్తి ఎపీ39యుజి9565 వాహనం పైన వస్తుండగా క్షుణంగా తనిఖీ చేయగా 83,500/- రూపాయలు పట్టుకోవడం జరిగింది అట్టి డబ్బులకు ఎలాంటి రసీదు లేనందున వాటిని గ్రివియస్ కమిటీకి పంపించడం జరిగిందని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లారాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల అట్టి రూపాయలను సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసులు, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, ఎక్సైజ్ పీసీ శ్రీనివాస్, రవి, సుదర్శన్ గౌడ్ కానిస్టేబుల్, (ఐటి బిపి) సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**మఖ్తల్ ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా ఆధ్వర్యంలో మే 1వ తేదీ బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న క్లబ్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షుడు అంబాదాస్ రావు తెలిపారు. డిస్ట్రిక్ట్ విజన్ చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో, రామ్ రెడ్డి లైన్స్ కంటి దవాఖాన సహకారంతో కంటి సమస్యలు ఉన్న వారు రావాలని, ఉచిత కంటి పరీక్షకు వచ్చేవారి వయస్సు 50 సంవత్సరాలు పైబడి ఉండాలని, వచ్చేముందు రేషన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు మూడింటి జిరాక్స్ ప్రతి తమ వెంబడి తీసుకురావాలని సూచించారు. మఖ్తల్ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పదవ తరగతి ఫలితాల్లో జిల్లా 5వ స్థానం

## జిల్లా విద్యాధికారికి మరియు సిబ్బందికి అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 30 (జనం సాక్షి):**

పదవ తరగతి ఫలితాల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయిలో జిల్లా 5 వ స్థానంలో నిలిచిందినందుకు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సంతోషం వ్యక్తం చేశారు. మెరుగైన ఫలితం సాధించినందుకు జిల్లా విద్యాధికారి మరియు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలను సాధించి రాష్ట్రంలో జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలనే ఆమె సూచించారు. విద్యార్థులకు సలహాలు సూచనలు ఇస్తూ ఎప్పటికప్పుడు వారికి మార్గదర్శకంగా విద్యా బోధన చేయాలని సూచించారు. ఈ సంవత్సరంలో సాధించిన ఫలితాలపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఎందుకు కష్టపడిన విద్యాధికారికి మరియు సిబ్బందికి అభినందనలు తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారు ఇకముందు మంచి విద్యాను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.





## అమరచింతలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**ఆత్మకూర్ / వనపర్తి ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో అమరచింతలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశవ్ నాగరాజుగౌడ్ మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వంశీ చంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నాగల కడుమూర్ పామిరెడ్డిపల్లి కిష్టం పల్లి మస్తిపురం సింగంపేట నంది మల్ల ఆర్ఆర్ సెంటర్ గ్రామాలలో విస్తృతంగా ఎన్నిక ప్రచారాన్ని చేపట్టారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తల బ్రహ్మరథం పట్టారు మక్తల్ నియోజకవర్గం లో వంశీ చంద్రారెడ్డికి భారీ మెజార్టీ అందించాలని పిలుపునిచ్చా. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అయుబ్ ఖాన్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి తో పాటు ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేఘన చేయూత

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 30 (జనం సాక్షి)**



శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగరాల గ్రామానికి చెందిన లిచారగొండ కురుమయ్య మాజీ వార్డ్ మెంబర్‌లి అనారోగ్య రీత్యా ఈరోజు ఉదయం 8 గంటలకు మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గం లిఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మేఘన చేత కింద ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే మెగా రెడ్డి నాయకులు ఆర్ నరేందర్ రెడ్డి కి తెలుపగా మరణించిన కుటుంబానికి ఆర్ నరేందర్ రెడ్డి చేతుల మీదుగా లి5000లి రూపాయలు మేఘన చేయూత కింద ఆర్థిక సాయం అందించడం జరిగింది .మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరఫున కుటుంబాన్ని ఆదుకుంటామని నాయకులు ఆర్ నరేందర్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చారగొండ ఆనందు కుమారి, తిరుపతి, కేశపాక చందు, కుమారి, కురుమూర్తి, బోగిని శివుడు, బాలకృష్ణ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**మక్తల్ ఏప్రిల్ 30 (జనంసాక్షి)**



పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ కురుమయ్య తెలిపారు. నర్వ మండలంలోని సమస్యత్మక గ్రామాలైన జక్కనపల్లి, కొత్తపల్లి గ్రామాలలో మంగళవారం సాయంత్రం కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కుర్మయ్య మాట్లాడుతూ పార్లమెంటు లోక్ సభ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతోపాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వర్తిస్తారని ఎస్సై గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, నర్వ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**రాయి కోడ్ ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

రాయికోడులోని ఎస్ ఎస్ పాటిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సాయి సమావేశంలో పిప్పడుపల్లి, నల్లంబల్లి ,నాగన్పల్లి, ఇందూరు, సిరూరు, తదితర గ్రామాలకు చెందిన సుమారు 300 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి దామోదర్ కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు మొగులప్ప, పిఎసిఎస్ చైర్మన్ నాగిశెట్టి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుభాష్ పాటిల్, శశికాంత్ పాటిల్, సతీష్ కుమార్, జ్ఞానేశ్వర్, హనుమాగౌడ్, ఏ నరేష్, జి విటల్, సతీష్ కులకర్ణి డాక్టర్ వెంకటేశం, ఎం శివకుమార్, న్యాయవాది దత్తు రెడ్డి, రాజశేఖర్ గౌడ్, శాంత కుమార్, విలాస్ రెడ్డి, వినయ్ కుమార్, నాగభూషణం, మచ్చేందర్, ఆర్ రాజుకుమార్, రఫిక్, ఆర్ తులసి దాస్, వీరేందర్ పాటిల్, అశోక్, నజీరుద్దీన్, బి యాదవ్, పీజీ విటల్, తోట బక్కన్న, వోగ్గు శ్రీనివాస్, ఓగ్గు మనిక్యప్ప, లతోపాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10 జీపీఏ సాధించిన తొగరుపల్లి పాఠశాల విద్యార్థిని కిర్తన

### మండల వ్యాప్తంగా 99.3 శాతం ఉత్తీర్ణత.

**కొండాపూర్ ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో 99.3 శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి భీమ్ సింగ్ ప్రకటనలో తెలిపారు. తొగరపల్లి పాఠశాలలో 10 జిపిఏ విద్యార్థి పి. కీర్తనకు 10 జి.పి.ఏ అక్షర పాఠశాల విద్యార్థి.డి. అన్వితలకు మండల విద్యాధికారి బీమ్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.ప్రవేట్ అక్షర పాఠశాలలో 10. జిపిఏ 4గురు విద్యార్థులు సాధించారు. పదో తరగతి పాస్ అయిన విద్యార్థులకు మండల విద్యాధికారి బీమ్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఉత్తీర్ణతకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

## దిగ్వాల్ ఉన్నత పాఠశాల విద్యార్థుల విజయభేరి

### వంద శాంతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం దిగ్వల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవతరగతి పరీక్షా ఫలితాలలో విజయ దుందుభి మోగించారు. 133 మందివిద్యార్థులు పరీక్షలు రాయగా 130 మంది ప్రత్యేకత సాధించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు సాయి చరణ్ , తులసి 10 జిపిఏ సాధించారు. 8 మంది విద్యార్థులు 9.8 జిపిఏ, 9 మంది విద్యార్థులు 9.7 జిపిఏ సాధించగా చాలామంది విద్యార్థులు 9 జిపిఏ కన్నా ఎక్కువ జిపిఏసాధించడం విశేషం. విద్యార్థులు వంద శాంతం ఉత్తీర్ణతను సాధించి జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలగా గుర్తింపు తెచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ తన అనిర్వచనీయమైన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.

# కాంగ్రెస్ హాయంలోనే అభివృద్ధి

- కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది
- సురేష్ శెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటాం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ



**రాయికోడు ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

కేంద్రంలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ పార్టీయే అని ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకే ఓటు వేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ దామోదర్ రాజనర్సింహ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన రాయికోడ్ లోని ఎస్ ఎస్ పాటిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని ఆందోల్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి జరిగింద న్నారు. రాష్ట్రంలో ఏకైక మహిళ క్రీడా పాఠశాలను మంజూరు చేసి అల్లాపూర్ చౌరస్తాకు తీసుకొస్తే బి ఆర్ ఎస్ నాయకులు సిద్ధిపేటకు తీసుకెళ్లారని అయినా రాయకోడ్ మండల ప్రజలు మౌనంగా ఉండిపోయారని గుర్తు చేశారు. మండలంలో మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయం, కంకల్ నుండి రైకోడ్ చౌరస్తా వరకు డబల్ రోడ్డు, బుదేరా లో డిగ్రీ కళాశాల, సుల్తాన్పూర్ లో జేఎన్టీయూ, బొగ్గులం పల్లి ఎత్తిపోతల పథకం,రాయికోడ్, వట్టిపల్లి లలో నూతన మార్కెట్ యార్డులు, విద్యుత్ సబ్ స్టేషన్లు, తదితర అభివృద్ధి పనులు తాను డిప్యూటీ సీఎంగా ఉన్నప్పుడే కంప్లీట్ చేశానని పది సంవత్సరాల పాటు అధికారములో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ అభివృద్ధి చేసిందో వివరించాలని సవాల్ చేశారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల పరిపాలనలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. సింగితంలో మూడు కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కోటి రూపాయలతో రాయకోడ్ చౌరస్తాలో హెల్త్ సబ్ సెంటర్, వట్టపల్లి, జోగిపేటలలో వంద పడకల ఆసుపత్రి, 80 కోట్ల రూపాయలతో బుదేరా నుండి మునిపల్లి మీదుగా సిరూరు వరకు డబల్ రోడ్డు, బొగ్గులపల్లి ఎత్తిపోతల పథకానికి నిధుల కేటాయింపు, గ్రామాలలో అన్ని మౌలిక వసతుల ఏర్పాటు చేసిన ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వందేనన్నారు. తనను నమ్ముకున్న ప్రతి కార్యకర్తను అన్ని విధాలు ఆదుకొని కంటికి రెప్పలా కాపాడుకుంటా మన్నారు. ప్రతి ఒక్కరూ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాయవాది జి అంజయ్య, జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్,డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు సిద్దన్న పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నరసింహులు, మాజీ అధ్యక్షులు బసవరాజ్ పాటిల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏ ప్రభాకర్, రాయికోడ్ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, తదితరులు మాట్లాడారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యేసయ్య మంత్రికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించండి

### సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట ఏప్రిల్ 30 (జనం సాక్షి):**

సదాశివపేట మండలంలో ఈరోజు మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో ప్రచారాణి నిర్వహించడం జరిగింది. ఈరోజు ఉదయం పెద్దాపూర్ నుండి మొదలైన ఈ ప్రచార కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలమదుకు వేయాలని కోరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను గెలిపించుకొంటె కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉంటే తెలంగాణ లో అభివృద్ధికి నిధులు సంమకురుతాయ్యన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణను అభివృద్ధి పతంలో నడిపించుకుందాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఆరు గ్యారంటీలో వందరోజులోనే కొన్ని అమలు చేసి చుపించామన్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ని తప్ప ప్రజలు వేరే ఏ పార్టీని కూడా నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసమై అనేక పథకాలను ముందు ముందుగా చేపట్టబోతుందన్నారు కాబట్టి ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మరియు మండల అధ్యక్షులు సిద్దన్న, సత్యనారాయణ కంది కృష్ణ, బీసీ సంఘం మాజీ డైరెక్టర్ పట్నం సుభాష్, రాయిపాడ్ రమేష్,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు జెడ్పిటిసిలు మరియు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్స్యకారులను ఆదుకుంటాం

### ఎండ తీవ్రతకు చెరువులో చేపలు మృతి

### బెక్కెం చెరువును సందర్శించిన కాంగ్రెస్ నాయకులు జూపల్లి అరుణ్.

**చిన్నంబావి ఏప్రిల్ 30 (జనం సాక్షి)**



చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కం గ్రామంలో చెరువును సందర్శించిన జూపల్లి అరుణ్. గత వారం నుంచి బెక్కెం చెరువులో నీళ్లు లేక చేపలు చనిపోతున్నాయని దానివల్ల మత్స్యకారులు తీవ్ర నష్టానికి గురవుతున్నారని తెలుసుకొని స్వయంగా వచ్చి చెరువును సందర్శించి మత్స్యకారులతోని జరిగిన నష్టం గురించి మాట్లాడి తెలుసుకుని అధికారులతోని మాట్లాడి మీకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మత్స్యకారులు మాట్లాడుతూ చెరువు లోతు లేకపోవడం ఎండ తీవ్రత వల్ల చెరువులోని నీరు తగ్గిపోవడం జరుగింది. దీనివల్ల చాపలు చనిపోతున్నాయని ఈ చెరువు పైనే మత్స్యకార కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని దయచేసి అధికారులతో మాట్లాడి బెక్కెం చెరువును పూడికతీస్తే కొంతవరకు ఈ నష్టం జరగకుండా ఉంటుందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కల్యాణ్ కుమార్, చిదంబర్ రెడ్డి, ఈదన్న యాదవ్, రంజిత్ కుమార్, చెరువు సొసైటీ సభ్యులు బాలకిష్టయ్య, తిరుపాలు, మహేష్, శాంతయ్య, కళ్యాణ్, శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మత్స్యకార సభ్యులు పాల్గొన్నారు.

## టేట్రా మద్యం 18 పాకేట్స్ పట్టివేత

**కృష్ణ. ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కృష్ణ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని చేగుంట చెక్ పోస్ట్ వద్ద మంగళవారం, కేంద్ర సాయుధ బలగాల (ఐటి బిపి) పోలీసులు, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించగా బాడియాల నుండి కున్సికు వెళుతున్న దుప్పల్లి మారెప్ప తండ్రి పేరు దుప్పల్లి సాబన్న కున్సీ గ్రామానికి చెందిన వ్యక్తి బైక్ మీద 150 జాతీయ రహదారి పైన వస్తుండగా అనుమానాస్పద రావడంతో తనిఖీ చేయగా 18 టెట్రా మద్యం ప్యాకెట్స్, మొత్తం (1.620 లీటర్లు)1620 ఎమ్ఎల్ నాన్ డ్యూటీ పెడ్ లిక్కర్, పట్టుకోవడం జరిగింది. అట్టి మద్యం, నారాయణపేట ఎక్సైజ్ స్టేషన్ కు పంపించడం జరిగుతుందని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50 వేల రూపాయలు, మరియు మద్యం, బంగారం, తీసుకువెళ్లారాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎడ్ కానిస్టేబుల్ యాదగిరి కానిస్టేబుల్, పీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అందుబాటులో ఉండి సేవ చేస్తా



ప్రసంగిస్తున్న ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్

**మానవపాడు,ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలోని, బిజెపి మండల అధ్యక్షుడు జి మురళి కృష్ణ ఆధ్వర్యంలో.. ఏర్పాటుచేసిన విజయ సంకల్పయాత్రలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ విజయ సంకల్ప యాత్రలో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి మరోసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు. నేను లోకల్ వాసిని మీ అందరి మధ్యలో ఉంటానని.. నరేంద్ర మోడీ జీ నాయకత్వంలో పేద ప్రజల కోసం పనిచేస్తున్నటు వంటి పార్టీ బిజెపి అని తెలిపారు. ప్రజల ఆశీర్వాదం ఇచ్చి నన్ను నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపిస్తే ప్రజల మధ్యలో ఉంటూ సేవ చేస్తానని చెప్పారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు వివిధ పథకాలు అమలు చేస్తామనీ మెడికల్ కాలేజీలో జన ఔషధ కేంద్ర ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని.. యువతకు పారదర్శకంగా ప్రభుత్వ ఖాళీల భర్తీని కొనసాగిస్తామని తెలిపి రైతులకు పసల్ బీమా యోజన ద్వారా నిరంతరంగా ఆర్థిక సాయం చేస్తాం అని ఆయుష్మాన్ భారత్ ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న మోడీ నాయకత్వం ఎంతో అవసరమని ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్ మానవపాడు లో అన్నారు. కేంద్రం అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థిం చాలని కోరారు. బిజెపి ప్రభుత్వం వస్తేనే అభివృద్ధికి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి. అలంపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజగోపాల్, జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ శర్మ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బలరాం రెడ్డి. జిల్లా కార్యవర్గ సభ్యులు అమరవాయి లాలు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఉపా అధ్యక్షులు ఈశ్వరు, చేన్నిపాడు కురుమన్న,శేఖర్ నాయుడు, యోగేశ్వర్, మధన్ మోహన్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..!

ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ చంద్రకాంత్

**మానవపాడు, ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని మానవపాడు ఎస్ఐ చంద్రకాంత్ తెలిపారు. జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు మానవపాడు మండలంలోని మంగళవారం గోకులపాడ్ గ్రామంలో..సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి తమ బ్యాంకు వివరాలు లేదా ఓటిపి నంబర్ చెప్పమని అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పరాదు అన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలు



జరగకుండా నిర్మూలించేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. అదే విధంగా వాహన దారులు రహదారి నిబంధనలు పాటించాలని, ప్రైవేట్ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాల్లో నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఎస్సై కోరారు. అలాగే మైనర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై, వారికి సహకరించిన వ్యక్తులపై ఫోక్సో చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయించినట్లయితే సంబంధిత వ్యక్తుల మీద కఠిన చర్యలు ఉంటాయన్నారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల యువత తమ విలువైన జీవితాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని సూచించారు. అనంతరం వివిధ సామాజిక అంశాలపై ప్రజలకు కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు..!



శ్రీరంగాపూర్ ఏప్రిల్ 30 (జనం సాక్షి)

కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పిలి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. టిఆర్ఎస్ పార్టీ గ్రామస్తులు మరియు నాయకుల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మంది బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు. శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శేరుపల్లి గ్రామం నుంచి మాజీ ప్రజాప్రతినిధులు వెంకట యాదవ్ అతని అనుచరులతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక నాయకుల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనపర్తి పట్టణంలోని నంది హిల్స్‌లో గల ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలోలి చేపట్టిన చేరికల కార్యక్రమంలో శేరుపల్లిలి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేకల వెంకటయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ ఈశ్వరయ్య, మాజీ ఉపసర్పంచ్ గోవింద్, యువ నాయకులు పెంటయ్యలతో పాటు మరో 50 మందికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఆశన్న కురుమన్న, పట్టణ నాయకులు వహిద్దిన్ గోవింద్, శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మే5న ఎర్రవల్లికి రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి రాక

**అలంపూర్ ఏప్రిల్ 30 (జనం సాక్షి )**

సర్వత్రిక ఎన్నికల ప్రచారం లో భాగంగా మే ఐదో తారీకు కాంగ్రెస్ పార్టీ స్టార్ కంపెనీయర్ రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు ఎర్రవల్లి మండల కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు రానున్నట్లు మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్.కాంగ్రెస్ నాయకులు తెలిపారు . జరుగబోయే బహిరంగ సభ స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సంపత్ కుమార్ మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రవల్లి ఎంపీటీసీ నిలిలక్ష్మి శ్రీనివాసులు. అలంపూర్ యువజన కాంగ్రెస్ నాయకులు రవి మాణిక్యరెడ్డి. లక్ష్మీనారాయణ రెడ్డి, మధు నాయుడులతో కలసి పరిశీలించారు. అనంతరం సంపత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ సభ విజయ వంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి అని కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అడ్డాకల్ పోలీసు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన మల్టీజోన్ ఐజీ సుధీర్ బాబు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని అడ్డాకల్ పోలీస్ చెక్ పోస్ట్ ను మల్టీజోన్ – ఐజీ సుధీర్ బాబు తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా జరిగేందుకు జిల్లా పోలీస్ సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఎన్నికల నియమావళి, భద్రత చర్యల సందర్భంగా పోలీసు అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనీ ఆయన ఆదేశించారు. చెక్ పోస్టలలో తీసుకోవలసిన చర్యలు, ఇతర శాఖ సమన్వయము అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జోన్–7 జోగులాంబ డిఐజి ఎల్ఎస్ చౌహన్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, డిఎస్‌పి వెంకటేశ్వర్లు మరియు బూత్పూర్ సిఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పదిలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**వీపనగండ్ల, ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షలో తమ సత్తా చాటారు. వివరాల ప్రకారం కస్తూర్బా పాఠశాలతో కలిపి మొత్తం 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. వీపనగండ్ల మండలం కేంద్రంలోని ఆంగ్ల మధ్యమంలో బత్తుల చరణ్ తేజ 9.5, జిపిఎ, తూముకుంట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సాయి తేజ 9.5 ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో వీపనగండ్ల విద్యార్థి అఖిల 9.3 బత్తుల శివ ఆవుల శ్రీకాంత్ 9.2 జి.పి.ఏ తృతీయ స్థానం సాధించారు. విపులంగా బాలుర పాఠశాలలో 100% పదవ తరగతి పరీక్ష ఫలితాలు సాధించామని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా తెలుగు మీడియంలో కస్తూర్బా పాఠశాల విద్యార్థి భూమిక 9.5, తులసి 9.5 జీపీఏతో ప్రథమ స్థానంలో నిలువగా, ద్వితీయ స్థానంలో భానుప్రియ 9.2, దేవకి 9.2 జిపిఎ సాధించారు.



## పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌దే విజయం

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల, ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ముఖ్య కార్యకర్త సమావేశానికి వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున తరలి రావడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లోక్ సభ ఎన్నికల్లో మల్లు రవిని భారీ మెజార్టీ తో గెలిపించాలని గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త లోక్ సభ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మల్లు రవిని అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వల్లభాపురం నారాయణరెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య, ఎస్. వెంకటయ్య,రామ్ రెడ్డి,చిన్నారెడ్డి, బొల్లారం సుదర్శన్ రెడ్డి, కిసాన్ రైతు సంఘం అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఎస్. రవీందర్ రెడ్డి, గోపి, కావలి మహేష్, ముంత రాజు, బాలపీరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్రోహం చేస్తే దొరతనం అనుకుండు

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ద్రోహం చేస్తే దొరతనం అనుకుండు కానీ, తెలంగాణ ప్రజలు చాలా తెలివైన వారని అందుకే బి ఆర్ ఎస్ పార్టీని బండకేసి కొట్టారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసి రవిందర్ రెడ్డి, మాధవ రెడ్డి, తులసి రాం నాయక్ ఆధ్వర్యంలో వెంకటాపూర్, దర్మాపూర్, పోతన్ పల్లి, గుట్ట మీది తాండాల నుంచి బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎన్‌పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ ఆలి తదితరులు పాల్గొన్నారు.